1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
సోమవారం | మార్చి 17, 2025 | www.navatelangana.com

నవరత్నాలు శిక్షణా కేంద్రంలో అడ్మిషన్లు ప్రారంభం

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ ఫస్ట్ (నవరత్నాలు) శిక్షణా కేంద్రం లో మగ్గం వర్క్, బ్యూటీషన్ కోర్సులకు అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని నవరత్నాలు శిక్షణా కేంద్రం పర్యవేక్షకులు గుండా మనోహర్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి తన సొంత నిధులతో మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని మహిళలకు, గృహిణులకు (నవరత్నాలు) శిక్షణా కేంద్రం ఏర్పాటు చేసి ఉచితంగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారని, ఇప్పటికే 224 మంది మహిళలు వివిధ కోర్సుల్లో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్నారని ఆయన చెప్పారు. పై రెండు కోర్సులకు ఔత్సాహికులు ఈ నెల 20 తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చని, ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. వివరాలకు 08542252575 ,9440410459 సంప్రదించండి.

ప్రజాభవన్‌లో రాజీవ్ యువ వికాసం పథకంపై చర్చ

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్



రాజు యువ వికాస్ పథకం విధివిధానాలపై ఆదివారం ప్రజాభవన్లో జరిగిన చర్చల రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబెద్దుల కొత్వాల్ పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ కలసి విధివిధానాలను రూపొందించినట్లు వెల్లడించారు.సోమవారం నుంచి రాజీవ్ యువ వికాసం పథకం అప్లికేషన్‌ల ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించనున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్ల కొత్వాల్ ,ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం , ఆదివాసి ఛైర్మెన్ బెల్యా నాయక్ పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ ,నిరుద్యోగ యువతీ యువకులకు సువర్ణ అవకాశంగా రాజీవ్ యువ వికాసం పథకమని వారు అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇంత పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు ఏర్పరచడానికి ఈ పథకం ఉపయోగపడతారని తెలిపారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని పలు అభివృద్ధి పనులకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.బాలానగర్ మండల పరిధిలోని పెద్దరేవిల్లి గ్రామంలో 33 బై 11 కేవీ సబ్ స్టేషనును శంకుస్థాపన చేశారు. అనంతరం తిరు మలయ్య కుంట తండాకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడమే కాకుండా గ్రామాలలో సిసి రోడ్లు అండర్ డ్రైనేజ్ ఎస్సీ వాడలలో సీసీ రోడ్లు సబ్ ప్లాన్ కింద పనులను జరుగుతున్నాయన్నారు. లోపల ఏది సమస్య ఉన్నందున పెద్దరేవెల్లి గ్రామంలో సబేస్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పలువురు మండల కాంగ్రెస్ నాయకులు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ బెట్టింగ్ యాప్స్ పై ప్రత్యేక నిఘా : ఎస్పీ

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లాలో అక్రమంగా ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్స్ ను ప్రోత్సహిస్తున్న వారి పై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ డి. జానకి, ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు.ఇటీవల యువత, విద్యార్థులు తక్కువ సమయంలో అధిక డబ్బులు సంపాదించాలనే ఆకాంక్షతో ఈ బెట్టింగ్ యాప్స్ లో పాల్గొనడం, అప్పులపాలై తీవ్ర ఒత్తిడికి గురవడం,చివరికి ప్రాణాలను కోల్పోతున్న ఘటనలు జరుగుతున్నట్లు మా దృష్టికి వచ్చినట్లు ఆమె వెల్లడించింది. పోలీస్‌శాఖ తరపున ఆధునిక సాంకేతికతను వినియోగించి,అక్రమ బెట్టింగ్ యాప్స్ పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అక్రమ బెట్టింగ్ యాప్స్ లో పాల్గొన్నా, గేమింగ్ యాప్స్ ను ప్రోత్సహించినా చట్టపరమైన చర్యలు తప్పవు.సోషల్ మీడియా వేదికగా వీటిని ప్రచారం చేసే ఇన్ఫ్లుఎన్సర్లపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు ఈ బెట్టింగ్ యాప్స్ బారిన పడుతున్నారు. ఇది వారి జీవితాలను నాశనం చేసే ప్రమాదం ఉంది" అని తెలిపారు. జిల్లా ప్రజలకు, యువతకు ఒక విజ్ఞప్తి. మీ చుట్టూ ఇటువంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

ఓపెన్ యూనివర్సిటీ అధ్యాపక విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవ తెలంగాణ మహబూబ్ నగర్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఎంవీఎస్ కాలేజ్ స్టడీ సెంటర్ లో పొలిటికల్ సైన్స్ , ఫస్ట్ అండ్ సెకండ్ ఇయర్, విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆత్మీయ వీడ్కోలు సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఎంవీఎస్ కళాశాలలోని, కాన్ఫరెన్స్, హల్ లో ఫస్ట్ అండ్ సెకండ్ ఇయర్ పొలిటికల్ సైన్స్ స్టూడెంట్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, ఎంఎస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి,స్టడీ సెంటర్ కోఆర్డినేటర్, సత్య నారాయణ గౌడ్ లు మాట్లాడుతూ, ఈ స్టడీ సెంటర్ లోనే పీజీని పూర్తి చేసుకున్న, పూర్వ విద్యార్థులే నేడు కౌన్సిలర్లుగా బాధ్యతలు నిర్వహిస్తూ వేలాదిమంది విద్యార్థులకు విద్యా బోధన చేయడం అభినందనీయమన్నారు. అధ్యాపకులు, రాములు, నరసింహ చారి, మాలిక్ పాషా, ఎల్లప్ప, కిరణ్మయి, కృష్ణవేణి లు మాట్లాడుతూ అనివార్య కారణాలవల్ల, ఉన్నత విద్యను అభ్యసించలేక మధ్యలోనే చదువును మానేసిన విద్యార్థులకు ఉన్నత విద్యా చదవడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఒక వరమని అన్నారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ నుండి విద్యను అభ్యసించిన లక్షలాది మంది విద్యార్థులు, ప్రభుత్వ, ప్రైవేటు మరియు వ్యాపార రంగాలలో ఉన్నత స్థానంలో ఉన్నారని తెలిపారు, ఈ కార్యక్రమం లో స్టడీ సెంటర్ సిబ్బంది, రఘు వర్ధన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, ఆంజనేయులు,విద్యార్థులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్, శంకర్ గౌడ్, రాఘవేందర్ రెడ్డి, రాధిక,యాదగిరి,అమృతం, మాధవి,రమేష్, శివకుమార్,కుర్మయ్య,సత్య కుమార్,సుధా,స్వాతి పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు పనులను ఎంపీ ప్రారంభం

నవ తెలంగాణ బాలానగర్.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ మండల పరిధిలోని సూరారం గ్రామంలో ఆదివారం 74 లక్షలు విలువ చేసే సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పింది ఒకటి చేస్తున్న ఒకటి అని ఆమె అన్నారు 6 గ్యారంటీలు అన్నారు ఒకటి అమలు కాలేదు విద్యా ఉద్యోగం అన్నారు పెన్షన్ రెట్టింపు అన్నారు ఏ ఒక్కటి అమలు చేయడం లేదని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ రైతులకు రుణమాఫీ కాలేదని ఆమె అన్నారు. రైతులను మభ్య పెట్టడం తప్ప చేసింది ఏమీ లేదని ఎంపీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తుందని ఆ పథకాలన్నీ మేమే చేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నారని ఆమె అన్నారు. అనంతరం జడ్చర్ల నియోజకవర్గం కన్వీనర్ పులమోని నరసింహులు మాట్లాడుతూ గ్రామంలో ఏ ఒక్క అభివృద్ధి పని కావడం లేదని 10 సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ఆయన ఎంపిత్రి తెచ్చారు కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చి ఇది రోజులైనాప్పటికీ గ్రామ సమస్యల గురించి పట్టించుకునే నాధుడే లేరని ఎంపీ దృష్టికి తెచ్చారు ఇప్పటికైనా తమ గ్రామానికి అభివృద్ధి పనులను అధికంగా ఇవ్వాలని కొనియాడారు.ఆమె వెంట పలువురు జిల్లా మండల నాయకులు ఉన్నారు. జిల్లా బిజెపి అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి. జిల్లా ఉపాధ్యక్షులు రాపోతుల శ్రీనివాస్ గౌడ్. బాలానగర్ మాజీ అధ్యక్షుడు కోట జనార్దన్. మండల అధ్యక్షుడు శ్రీశైలం , కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



మండుతున్న ఎండలు

- జాడలేని చలివేంద్రాలు
- వాటర్ బాటిల్లతో సరి..
- స్వచ్ఛంద సంస్థలు దాతలు ముందురావాలి





ప్రజలకు అవసరాలు కోసం కనీసం వేసవికాలంలో ప్రజల కోసం కార్యాలయల సమీపంలో తాగడానికి మంచినీళ్లు ఏర్పాటు చేయాలి. కానీ అలాంటివి చేయలేదని ప్రజలు తెలిపారు.అదేవిధంగా ఊట్కూర్ అంబేద్కర్ చౌరస్తాలో వివిధ ప్రాంతాల్లో దాతలు ముందుకు వచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేస్తే ఎంతో మేలుగా ఉంటుందన్నారు. ఒకపక్క ఎండలు మండుతున్న తరుణం లో తాగునీటి కోసం ప్రజలు కష్టాలు పడి పరిస్థితి ఏర్పడుతుంది. మరో పక్క నీళ్లు దొరకని పరిస్థితుల్లో వాటర్ బాటిల్లను కొనుగోలు చేసి గొంతులు తడుపు కోవలసిన పరిస్థితి నెలకున్నది. వేసవికాలం ఉండడంతో మధ్యాహ్నం సమయంలో హోటల్‌లు కూడా బంద్ అవుతున్నాయి. మళ్లీ సాయంత్రం సమయంలో హోటల్లు చేరడంతో మధ్యాహ్నం నీళ్ల కోసం ఇబ్బందులు పడే పరిస్థితి దాపురించిందని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వం, స్వచ్ఛ సంస్థలు దాతలైన ముందుకు వచ్చి చొరవ తీసుకొని మండల కేంద్రంలో చలి వేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



ఎండలు భగభగ మండుతున్నాయి. ఈ ఎండలతో ప్రజలు తాగునీటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ ప్రజలు, ఉపాధిపనిలోకానీ, బస్‌స్టాండ్ కేంద్రంలోగాని తాగునీటికి ఇబ్బందిగా ఉందని ప్రయాణికులు తెలిపారు.

దాతల ముందుకొస్తే



చలివేంద్రం ఏర్పాటు కోసం మాగ్రామంలో దాతలు ముందుకు వస్తే బాగుటుంది.నేను కూడా తన వంతు సహకారం చేస్తా.


-హనుమంతు ,
మాజీ ఎంపీటీసీ, ఊట్కూర్

చలివేంద్రం ఏర్పాటు చేయాలి



చలివేంద్రం ఏర్పాటు చేయటంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది.స్వచ్ఛంత సంస్థలు దాతల ముందుకొచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి.అదేవిధంగా ఊట్కూరు మండల పరిధిలోని అయా గ్రామాలల్లో నిటీ సమస్య లేకుండా చూడాలి.

నారాయణ,
సీఐటీయూ మండల కన్వీనర్





నిత్యం అనేక మంది వస్తుంటారు

వివిధ గ్రామాల నుండి పనుల నిమిత్తం ఊట్కూర్ కు అనేకమంది నిత్యం వస్తుంటారు. వారికి తాగునీరు తాగడానికి ఇబ్బందికరంగా ఏర్పడింది. చలివేంద్రాలు ఉంటే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

కురుమయ్య
-అవుసలోనిపల్లి గ్రామం.



నవతెలంగాణ-ఊట్కూర్

ఉట్కూర్‌కు 23 గ్రామ పంచాయతీలున్నాయి. మండలంలోని తహసీల్దార్, ఎంపీడీవో ,వ్యవసాయ శాఖ ,పశు శాఖ తదితర కార్యాలయంలో ప్రజలు నిమిత్తం నిత్యం వస్తుంటారు. అధి కారులు స్వచ్ఛంద సంస్థలు దాతలు

యాదయ్య కుటుంబ సభ్యులకు అండగా ఉంటాం

బీఆర్ఎస్ యువనేత అభిమన్యు రెడ్డి



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలం దొండ్లపల్లి గ్రామంలో కుర్వ యాదయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి యాదయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీపీలు, బీఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఒక న్యాయం అధికారులకు ఒక న్యాయమా

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు,కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్
- లక్షల రూపాయల చెట్లను నరికితే అధికారులు ఏం చేస్తున్నారు
- సెక్షన్ అధికారిని సస్పెండ్ చేయకపోతే ఉద్యమం చేపడతాం



నవతెలంగాణ- మహమ్మదాబాద్

రైతులకు ఒక న్యాయం అధికారులకు ఒక న్యాయమా అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు,రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ ప్రశ్నించారు.మండల పరిధిలోని జూలపల్లి ఫారెస్ట్‌లో కలప అక్రమాలపై ఆదివారం ఫారెస్ట్‌ని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పర్యావరణాన్ని కాపాడవలసిన అధికారులే అడవిని అమ్ముకోవడం ఎంత వరకు న్యాయమని ఆరోపించారు.ఇదే మండలంలో అడవిలో చెట్లు కొట్టిరని రైతులను జైలుకు పంపారు.రైతులకు ఒక చట్టం... అధికారులకు ఒక చట్టమా,అడవిలో ఉన్న నీలగిరి, ఇతర చెట్లను సొంత లాభాల కోసం చెట్లను కొట్టి అమ్ముకొని అడవిలో ఆనవాలు లేకుండా పెట్రోల్ పోసి తగలబెట్టాడం దుర్మార్గమన్నారు. ఇదే అడివిలో మేకల కాపరి మేకలకు మేత కోసం ఒక చెట్టు కొట్టాడని వచ్చి మేకను తీసుకపోవడం జరిగిందని గుర్తు చేశారు. దీనితో ఆగకుండ జరిమానా కూడా కట్టించుకున్నారని గుర్తు చేశారు. అక్రమాలకు పాల్పడిన సెక్షన్ అధికారి అడవిని అమ్ముకుంటుంటే పై అధికారులు ఎందుకు అధికారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి అక్రమాలకు పాల్పడిన అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా సభ్యులు గుండుమల్ల నర్సిములు,వై లక్ష్మయ్య,మండల సీపీఐ(ఎం) నాయకులు బాల్ రెడ్డి,బి రాజు, అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎకరాకు రూ.25వేలు రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లే గోపాల్
- ఎండిపోయిన పంటలను పరిశీలించిన సీపీఐ(ఎం) బృందం



నవతెలంగాణ -హన్వాడ

ఎకరాకు 25వేలు రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లే గోపాల్ అన్నారు.మండలంలో పలు గ్రామాల్లో ఎండిపోయిన పంటలను వాటిని సీపీఐ(ఎం) బృందం ఆదివారం మండలం లో పరిశీలించారు, ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు బాగా పడ్డాయని అందుకు రైతులు పంటలు వేశారన్నారు. కానీ భూగర్భజలాలు బోరు బావులలో అడగంటి పోవడంతో బోర్లు ఎండి పోయాయన్నారు.యారోనిపల్లి లో 7 మంది రైతులు 12ఎకరాలు, తిరుమల గిరి లో 9ఎకరాలు, మునిమోక్షంలో 14ఎకరాలు, మాదారంలో 4ఎకరాలు ఎండిపోయినట్లు మా పరిశీలనలో తేలిందన్నారు. జిల్లా ఉన్నత అధికారులు ఎండిన పంటలను పరిశీలించి ఎకరాకు 25వేలు రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించక పోతే రైతులను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రైతులు వేల రూపాయలు అప్పులు చేసి పంటలు పంటలు సాగు చేశామని బోరున విలపించారు. పశువులకు వేసిన పశుగ్రాసం పూర్తిగా ఎండిపోవడంతో పశువులను అమ్ముకోనే పరిస్థితి ఉందన్నారు. మే నెలలో పశువులకు పశుగ్రాసం కొరత తీవ్రంగా ఉంటుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాది రైతు ప్రభుత్వం అంటూ పెట్టు బడి కోసం ఇచ్చే సహాయం ఇంత వరకు పూర్తి స్థాయిలో ఇవ్వలేదన్నారు.మూడు ఎకరాలపై బడిన రైతులకు ఇంకా రైతు భరోసా ఇవ్వలేదన్నారు.కార్యక్రమం లో మండల కార్యదర్శి ఏ లక్ష్మయ్య, తీర్మాలగిరి, రాములు, రేఖమయ్య శేఖర్, వెంకటయ్య ,తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు:ఎమ్మెల్యే



నవతెలంగాణ- మిడ్జిల్

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాజకీయాలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం అందించడం లక్ష్యంగా పనిచేస్తుందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని దోనూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ, మున్ననూరు గ్రామంలో సీసీ రోడ్డు పనులను మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతి సంక్షేమ పథకాలను అర్హులైన పేదల అందరికీ అందించడం లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. గ్రామాలలో అన్ని కాలనీలో సీసీ రోడ్డులు వెయ్యాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందని కుటుంబం లేదని ఆయన అన్నారు. ప్రతి గ్రామానికి, తండాలకు బీటీ రోడ్డుతో పాటు మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు గౌస్ రబ్బాని,ఎంపీ డీవో గీతాంజలి,కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సత్యంగౌడ్, బంగారు, మల్లికార్జున్ రెడ్డి,సాయిలు,గౌస్,విజయ్‌కుమార్, వెంకటేష్ గౌడ్, జాంగిర్, వెంకటయ్య, బాబా, మల్లేష్, నర్సింలు, మల్లేష్, శివరాజ్, , శ్రీధర్ రావు, బోయిన్పల్లి ప్రశాంత్ రెడ్డి, రవిబొంగ్ర,పంచాయతీ కార్యదర్శులు వెంకటేష్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలం తీర్మాలపూర్ గ్రామ పంచాయతీలోని నర్సంపల్లి తండాకు చెందిన కేతావత్ దస్రు నాయక్(60) అనారోగ్యంతో మరణించారు. నాయకుల త్వర సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి దస్రు నాయక్ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు.కార్యక్రమంలో రాజాపూర్ మాజీ ఎంపీపీ సుశీల రమేష్ నాయక్, తిరుమలాపూర్ మాజీ ఉప సర్పంచ్ శంకర్ నాయక్, నర్సంపల్లితాండా పార్టీ ప్రెసిడెంట్ రాజారాం నాయక్, తండావసూలు ,బీఆర్ఎస్ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
సోమవారం | మార్చి 17, 2025 | www.navatelangana.com

వైద్య శిబిరం విజయవంతం



నవతెలంగాణ- వనపర్తి రూరల్

ప్రముఖ వైద్యుడు జిల్లెల మాధవరెడ్డి జ్ఞాపకార్థం గోపాల్‌పేట్ మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ లో ఆల్ ఇండియా ప్రొఫెషనల్ ఏఐసీసీ వైద్య విభాగం డాక్టర్ జిల్లెల ఆదిత్యరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. శిబిరాన్ని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల్ల చిన్నా రెడ్డి ప్రారంభించగా వైద్యులు గర్భాశయ, రొమ్ము క్యాన్సర్, చర్మ, గుండె, చెవి, ముక్కు, కంటి సం బం ధిత వ్యాధులకు వైద్య పరీక్షలు, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గోపాల్‌పేట, రేవల్లి మండల ప్రజలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ



నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు పట్టణానికి చెందిన సంబు అశోక్ భార్య శ్రీలత గుండె పోటుతో శనివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ పెబ్బేర్ పట్టణ అధ్యక్షుడు దిలీప్ కుమార్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వనం రాములు, నాయకులు జగన్నాథ నాయుడు, పెద్దింటి వెంకటేష్, ఎండి.మజీద్, వడ్డే రమేష్, బాలస్వామి, ఎల్లయ్య, శంకర్, సురేష్, అఖిల్, సంబు రాము తదితరులు ఉన్నారు.

ప్రజల అభివృద్ధే ప్రజా పాలన ధ్యేయం

• ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ -పెబ్బేరు

తెలంగాణ రాష్ట్రంలో ప్రజల అభివృద్ధే ధ్యేయంగా ప్రజాపాలన సాగుతుందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఆదివారం పెబ్బేరు ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత పది సంవత్సరాల బీఆర్‌ఎస్ పాలనలో చేసిన అప్పులు వాటికి కడుతున్న వడ్డీలను వివరిస్తూ, 14 నెలల కాంగ్రెస్ ప్రజా పాలనలో చేపట్టిన సంక్షేమం అభివృద్ధిని తెలంగాణ సమాజానికి వివరించారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాల్లో కేసీఆర్ కుటుంబం దోపిడీ చేశారని, వనపర్తిలో ఆ పార్టీ నేత, పెబ్బేరులోఆయన అను చరులు దోపిడీ చేశారన్నారు. నిజాయితీగా పని చేస్తున్న ప్రజా ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం కూలిపోతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా కాంగ్రెస్‌లోనే ఉంటారని గుర్తు చేశారు. మీడియా వాస్తవాలను గుర్తించాలన్నారు. ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడిన మాటలను కొందరు వక్రీకరిస్తున్నారన్నారు. కొందరు బీఆర్‌ఎస్‌కు అనుకూల మీడియాగా ఏర్పడి అలజడి సృష్టిస్తున్నారని అలాంటి వారిపై ప్రభుత్వం తగు చర్య తీసుకుంటుందన్నారు. పూజారులకు వేరే చోట స్థలం ఇచ్చి సంత స్థలాన్ని పెబ్బేరుకే చెందేలా చేస్తామన్నారు. సమా వేశంలో మార్కెట్ చైర్‌పర్సన్ గౌని ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంక టేష్ సాగర్, మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడ్, మోతె రాములు, నరసిం హనాయుడు, నాయకులు వెంకట్ రాములు, రంజిత్ కుమార్, సురేందర్ గౌ డ్, రాజశేఖర్, జగదీశ్వర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, రాములు యాదవ్, బాల గౌడు వెంకటయ్య గౌడ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సాయం

పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన పలువురు రైతుల పశుగ్రాసం వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు దగ్ధం కాగా ఆదివారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బాధిత రైతులను పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.

సీసీ, డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ

పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామంలో రూ.45 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆదివారం ఎమ్మెల్యే మేఘారెడ్డి భూమి పూజ చేశారు.

ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి సహకారం

మండల ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి సహకరిస్తానని ఎమ్మెల్యే మెఘారెడ్డి అన్నారు. ఆదివారం పెబ్బేరు ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ప్రెస్‌క్లబ్‌ను కొనసాగించడం అభినందనీయమన్నారు. భవన నిర్మాణానికి మొదటి విడతగా రూ.5 లక్షల నిధులు మంజూరు చేశామని తర్వాత మరో రూ.7 లక్షలు మంజూరు చేసి నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెఘారెడ్డిని పెబ్బేర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జి.బాలవర్ధన్, సభ్యులు ఘనంగా సన్మానించారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో సమస్యల తాండవం

• బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ యుగంధర్‌గౌడ్



ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న రాచాల యుగేందర్‌గౌడ్

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు ఒకప్పుడు నియోజకవర్గంగా వెలిగిన ప్రాంతమని, ఇప్పుడు సమస్యలు తాండవిస్తుండటంతో పట్టణ ప్రజలు అవస్థలు పడుతున్నారని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు. ప్రజా సమస్యలపై ఆయన చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమం ఆదివారం ఆత్మకూరు మున్సిపాలిటీలో కొనసాగింది. ముందుగా ఆయన వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి, ప్రభుత్వ ఆసుపత్రి, బస్టాండ్‌ను పరిశీలించి, గాంధీ చౌక్ మీదుగా మార్కెట్ యార్డు వరకు ప్రజల సమస్యలను తెలుసుకుంటూ నడక కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలోని 30 పడకల ఆసుపత్రిలో కేవలం నలుగురు మాత్రమే డాక్టర్లు ఉండటం శోచనీయమన్నారు. రోగులు ఆసుపత్రికి వెళ్లాలంటే జంకుతున్నారన్నారు.30 పడకల ఆసుపత్రిని 50 పడకలకు పెంచి సరిపడా సిబ్బందిని నియమించి రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఆత్మకూరు ఆర్టీసీ బస్టాండ్ ఆర్టీసీ, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో చెత్త డంపింగ్ యార్డును తలపిస్తోందన్నారు. బస్టాండ్‌ను శుభ్రం చేయకుంటే మంగళవారం వచ్చి చెత్తను శుభ్రం చేసే వరకు ఇక్కడే కూర్చుంటాన్నారు. పట్టణంలో రోడ్లు వేసినా మురుగు వెళ్లేందుకు డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టలేదన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మున్సిపాలిటీల్లో అభివృద్ధి కుంటుపడిందని, దారి వెంట ఎవరినీ పలకరించినా సమస్యలనే వివరిస్తున్నారన్నారు. రైతులకు సాగునీరు అందక పంటలు ఎండుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. పట్టణ ప్రజలు, రైతుల సమస్యలను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి మండల అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, నారాయణపేట జిల్లా అధ్యక్షుడు చిట్యాల లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వప్న యాదవ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప దేవాలయ అధ్యక్షుడికి సన్మానం



గురుస్వామిని సన్మానిస్తున్న శిష్య బృందం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన ముత్తు కృష్ణ గురుస్వామిని ఆదివారం ఆయన శిష్య బృందం అభినందనలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి దేవాలయం దినదినాభివృద్ధి చెందాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, బీఆర్‌ఎస్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, ఆవుల రమేష్, ఉంగ్లం తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

• సీపీఐ(ఎం) నాయకుల డిమాండ్
• గ్రామాల్లో ప్రజా సమస్యలపై సర్వే

నవతెలంగాణ-ఆత్మకూరు

గ్రామాల్లో నెలకొన్న సమస్యలనుపరిష్కరించాలని సీపీఐ(ఎం) నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమరచింత మండలం నందిమాల్ల గ్రామపంచాయతీలో ఆదివారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజా సమస్యలపె సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు రమేష్, కురుమూర్తి, .అజయ్, పాండు, రాఘవ మాట్లాడుతూ నందిమల్ల గ్రామానికి 750 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనా నేటికీ ఏ ఒక్కరికీ ప్రొసిడింగ్ ఇచ్చి నిర్మాణ పనులు చేపట్టిన పరిస్థితి లేదన్నారు. పక్కనే జూరాల ప్రాజెక్టు ఉన్నా తాగేందుకు మంచి నీళ్లు లేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేటికీ అమలు పంచ లేదన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని, రేషన్ కార్డులు ఇవ్వాలని పింఛన్లు మం జూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు రవి, కుర్మన్న, ఆంజనేయులు, నారాయణ, ముకుందా, మైబు తదితరులు పాల్గొన్నారు.



నందిమల్ల గ్రామంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న సీపీఎం నాయకులు

అమరచింతలో..

అమరచింత మున్సిపాలిటీలోని 1వ వార్డులో ప్రజా సమస్యలపై ఆదివారం సీపీఎం నాయకులు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి జి.ఎస్.గోపి, మండల నాయకులు బి.వెంకటేష్ మాట్లాడుతూ వార్డులో ప్రధానంగా నాగుల బావిలో మురుగు నీరు చేరి దుర్గంధవ వెదజల్లుతోందన్నారు. మురుగు నీటిని బయటికి పంపించే మార్గం చేయాలన్నారు. అదే విధంగా మజీద్ వెనకాల ఉన్న గుంతలో మురుగు నీరు చేరడంతో దోమల బెడద నెలకొందని దీంతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. షాదిఖాన వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌కు కంచె లేక పోవడంతో పిల్లలు వెళ్లి కరెంటు తీగలను ముట్టుకునే ప్రమాదముందని వెంటనే కంచె ఏర్పాటు చేయాలన్నారు. రాజావలి దర్గా పార్క్‌లో పిల్లలు ఆడుకునే సామాగ్రిని ఏర్పాటు చేయాలని, కాసిం ఇంటి నుండి శివాజీ నగర్ సెంటర్ వరకు అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్డు వేయాలని, పెండింగ్లో ఉన్న డ్రైనేజీని నిర్మించాలని డిమాండ్ చేశారు. వేసవికాలం దృష్టిలో పెట్టుకొని తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు విష్ణు, శాఖ కార్యదర్శి చంటి, పార్టీ నాయకులు మల్లేష్, శ్రీను, అంజి, నరేందర్, రాజిక్ , బుచ్చన్న, విష్ణు , జిలాని ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.



అమరచింతలో సమస్యలను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు దళిత వ్యతిరేకులు

• కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మల దహనం

నవతెలంగాణ-పెబ్బేరు

బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిలు దళిత వ్యతిరేకులని బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం పెబ్బేరు సుభాష్ చౌరస్తాలో ఎమ్మెల్యేలు కేటీఆర్, జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు రంజిత్ కుమార్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ నాయకులు బడుగు బలహీన వర్గాలను చిన్న చూపు చూస్తున్నారని, స్పీకర్ స్థానంలో ఉన్న దళిత వ్యక్తి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల వైఖరి మార్చుకోవాలని లేకపోతే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గౌని ప్రమోదిని, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్, మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడ్, మోతే రాములు, నరసింహనాయుడు, నాయకులు సురేందర్ గౌడ్, రవీందర్ నాయుడు, జగదీశ్వర్‌రెడ్డి, గంధం రాజశేఖర్, సునీల్, వెంకట్రాంరెడ్డి, దయాకర్‌రెడ్డి, రాములు యాదవ్, సత్యం, వీరస్వామి, బాలగౌడ్, భాస్కర్, సోమాగౌడ్, వెంకటయ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



పెబ్బేరులో కేటీఆర్, జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వనపర్తిలో..

వనపర్తి రూరల్: శాసనసభ స్పీకర్‌ను శాసనసభలో అవమాన పరచడాన్ని నిరసిస్తూ ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్‌లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ చందర్ లక్కాకుల సతీష్ ,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆదిత్య అధ్వర్యంలో కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏకవచనంతో మాట్లాడి సభ మర్యాదను మంట కలి పారన్నారు. గతంలో లోక్ సభ స్పీకర్ తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరాకుమారికి కేసీఆర్ అపాయింట్ మెంట్ ఇవ్వలేదన్నారు. నేరెళ్లకు వెళితే అరెస్టు చేశారని, బీఆర్‌ఎస్ దళిత ముఖ్యమంత్రి చేస్తానని దళితులను మోసం చేసిందన్నారు. గతంలో బీఆర్‌ఎస్ శాసనమండలి చైర్మన్ మీద కాగితాలు పడేశారని ఇద్దరి సభ్యులను తొలగించారని ఇది మర్చిపోయారా అంటూ వారు ప్రశ్నించారు. దళిత బిడ్డను అవమానపరిచినందుకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందకు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు క్షమాపణ చెప్పాలని లేదంటే దళిత బిడ్డలు మిమ్మల్ని వదిలి పెట్టారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్స్, కో ఆప్షన్ మెంబర్స్, తదితరులు పాలొన్నారు.



వనపర్తిలో కేటీఆర్, జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వనపర్తిని క్రీడా హబ్‌గా ఏర్పాటు చేస్తా

• రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి



నవతెలంగాణ-వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రాన్ని త్వరలోనే క్రీడా హబ్‌గా చేయనున్నట్లు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడ మేఘారెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాలకృష్ణ క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన 68వ ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి అండర్ 14 ఫుట్‌బాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారిస్తే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందవచ్చునని, క్రీడాకారులందరూ గెలుపు ఓటములను స్ఫూర్తిదాయకంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. వనపర్తిలో రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ ఏర్పాటు చేయనున్నామని దీని ద్వారా మూడోవ తరగతి నుంచి నుంచి పీజీ వరకు ఉన్నత విద్య అందించవచ్చునని మెఘారెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 35 అడ్వాన్స్‌డ్ ఐటిఐ ఇన్స్టిట్యూషన్ లను ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని క్రీడల్లో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన క్రీడాకారులకు శిక్షణ ఇచ్చి తయారుచేయునట్లు ఆయన తెలిపారు. త్వరలోనే ఫుట్బాల్ అకాడమీ ఏర్పాటు చేయనునట్లు. వనపర్తిని రాష్ట్రస్థాయిలోనే క్రీడాపర్తిగా గుర్తింపు వచ్చే విధంగా 50 గదులతో వసతి గృహాన్ని నిర్మిస్తామని ఆయన తెలిపారు. అండర్ 14 బాల బాలికలకు నిర్వహించినటువంటి క్రీడ లలో 20 బాలికల జట్లు 20 బాలుర జట్లు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. బాలికల విభాగంలో నిజామాబాద్ జిల్లాకు మొదటి స్థానంలో నిలువగా రెండో స్థానం ఆదిలాబాద్, మూడవ స్థానం రంగారెడ్డి. బాలుర విభాగంలో మొదటి స్థానం హైదరాబాద్ రెండవ స్థానం మహబూబ్‌నగర్ మూడో స్థానలంలో రంగారెడ్డి జట్లు నిలిచాయ న్నారు. విజేతలకు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ , ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీని వాస్ గౌడ్, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, సమన్వయకర్త, లక్కాకుల సతీష్, జిల్లా క్రీడా శాఖ అధికారులు సుధీర్ కుమార్ రెడ్డి, సురేందర్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

పెద్దమందడి మండలం అల్వాల గ్రామానికి చెందిన అంజనమ్మకు చెందిన పూరిగుడిసే వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తుగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదివారం ప్రమాద స్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబానికి రూ. 10వేల ఆర్థిక సహాయం అందజేసి త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని భరోసా ఇచ్చారు.

పాఠశాల కార్యాలయం ప్రారంభం

వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో ఏర్పాటు చేసిన శ్రీరితంబర పాఠశాల కార్యాలయాన్ని ఆదివారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు చదువుతోపాటు మానవతా విలువలు నేర్పించాలని, విద్యను వ్యాపార దృష్టితో చూడొద్దని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

ఎస్సీ వర్గీకరణ చట్టం త్వరగా అమలులోకి తీసుకురావాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో ధర్నాచౌక్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఆదివారం మోకాళ్ల మీద నిలబడి నిరసన వ్యక్తం చేశారు. దీక్షలకు స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ రాజారాం ప్రకాష్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంధం గట్టయ్య , తగుల వెంకటస్వామి, బోరెల్లి వెంకటయ్య, అడ్డాకుల పవన్ కళ్యాణ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకురులో..

ఆత్మకూరు: ఆత్మకూరు పట్టణంలో గాంధీ చౌక్‌లో ఎస్సీ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమం ఆదివారం ఐదో రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పిస్తూ గ్రూప్స్ ఫలితాలలో అమలు చేయాలని సూచించారు. ఎస్సీ వర్గీకరణకు అమలకు ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దండు రామకృష్ణ, నాయకులు ఎమ్మెస్ జిల్లా నాయకులు లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దండు శ్రీనివాసులు, జానకి రాములు, కురుమూర్తి బాలకృష్ణ చంద్రన్న మాసన్న పట్నం శేఖర్, గణపురం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకిచ్చిన హామీలు అమలు చేయాలి

• రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటయ్య

నవతెలంగాణ-ఆత్మకూరు

కాంగ్రెస్ ప్రభుత్వ ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ రైతు భరోసా ఇచ్చి ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వార్ల వెంకటయ్య డిమాండ్ చేశారు. ఆత్మకూరు పట్టణంలోని వర్తక సంఘ భవనంలో ఆదివారం దుప్పల్లి మాసన్న అధ్యక్షతన తెలం గాణ రైతు సంఘం వనపర్తి జిల్లా మూడో మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది రైతు సంఘమన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నో వాగ్దానాలు ఇచ్చినా అమలు చేయలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా కింద ఎకరాకు రూ. 15వేలు ఇస్తామని చెప్పి 12వేలకు కుదించిందని విమర్శించారు. రైతు రుణ మాఫీకి 42 లక్షల మంది రైతులకు గాను కేవలం 24 లక్షల మందికి మాఫీ చేశారన్నారు. రైతు పరికరాలు సబ్సిడీపై ఇవ్వాలని, పంట నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా స్వామినాథన్ సూచించిన ప్రకారం వ్యవసాయ రంగాన్ని పరిరక్షించాలని , రైతులకు పంట గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దుప్పల్లి మాసన్న, ఉపాధ్యక్షులుగా భీమన్న, మూలమల్ల, ప్రధాన కార్యదర్శిగా రాబర్ట్, కుమార్ కడుకుంట్ల, సహాయ కార్యదర్శి, కోశాధికారిగా మషప్పను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రాబర్ట్, ఏఐటియుసి జిల్లా నాయకులు శ్రీహరి, సీపీఐ నాయకులు విజయరాములు, రైతు సంఘం నాయకులు మషన్న, మోష, శాంతి సంఘం నాయకులు లక్ష్మీనారాయణ శెట్టి, మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

అగ్నివీర్ రిక్రూట్మెంట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

అగ్నిపథ్ స్కీం క్రింద అగ్ని వీర్ రిక్రూట్మెంట్కు 2025- 26 సంవత్సరానికి గాని తెలంగాణలోని 33 జిల్లాల నుండి అవివాహిత పురుషుల నుండి దరఖాస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైందని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అగ్నివీర్ లోని వివిధ కేటగిరి కింద నియామకాలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ నెల 12వ తేదీ నుండి ఏప్రిల్ 10వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అగ్ని వీర్ జనరల్ డ్యూటీ, అగ్ని వీర్ టెక్నికల్, అగ్ని వీర్ క్లర్క్ లేదా స్టోర్ కీపర్, అగ్నివీర్ ట్రేడ్ మెన్ వంటి వివిధ కేటగిరీలలో నియామకాలు జరుగుతున్నాయని అగ్నివి జనరల్ డ్యూటీకి పదో తరగతిలో 40 శాతం మార్కులతో పాసైన వారు అర్హులని, అగ్ని వీర్ టెక్నికల్ కేటగిరికి ఇంటర్మీడియట్లో ఎంపీసీ విభాగంలో 50 శాతం మార్కులతో పాసైన వారుఅర్హులని, అగ్నివీర్ క్లర్కు కు ఇంటర్‌లో ఏదైనా గ్రూపు నుండి 60 శాతం మార్కులతో పాస్ అయిన వారు అర్హులని, అగ్ని వీర్ ట్రేడ్ మెన్‌కి 60 శాతం మార్కులతో పదో తరగతి పాసైన వారు అర్హులని, ఈ అగ్నివీర్ రిక్రూట్మెంట్లో పాల్గొనే వారి వయస్సు 17 1/2 సంవత్సరాల నుండి 21 సంవత్సరాల వరకు ఉండాలని, ఈ నియామక ప్రక్రియ రెండు ఫేజ్‌లో ఉంటుందని మొదటి ఫేజ్ లో కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామ్స్ 200 మార్కులకు ఉంటుందని రెండవ ఫేజ్‌లో రిక్రూట్మెంట్ ర్యాలీ ఉంటుందని ఈ ర్యాలీలో రన్నింగ్, శారీరక పరీక్షలు నిర్వహిస్తారన్నారు. దరఖాస్తు చేసుకునేవారు రూ.250 రుసుము చెల్లించాలన్నారు. ఈ పరీక్ష జూన్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు www.joiniindianarmy.nic.in%. లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

రేచింతలలో వైద్య శిబిరం



వైద్యుడిని సన్మానిస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని రేచింతల గ్రామంలో ఆదివారం ఆత్మకూరు పట్టణానికి చెందిన మహా లక్ష్మి ఆయుర్వేద క్లినిక్ డాక్టర్ రిషికేశ్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు డాక్టర్ రిషికేసును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ అశోక్ కుమార్, రేచింతల గ్రామ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేస్తున్న ప్రభుత్వం

- ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి
- గ్రామాలలో పలు అభివృద్ధి పథకాలకు భూమిపూజ



నవతెలంగాణ- తెలకపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేస్తున్నామని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలానికి చేరుకున్న వారు మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి, సీసీ రోడ్స్ సంబంధించి భూమిపూజ చేశారు. అదేవిధంగా గట్టునెల్లికుదురు గ్రామంలో బస్ స్టాప్, సీసీ రోడ్, డ్రైనేజ్, కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఉన్నదని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రుణమాఫీ, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, రైతు భరోసా తదితర పథకాల అమలు పరుస్తుందని వారు అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, ఈడీ, ఎస్సీ కార్పొరేషన్ అధికారి రామ్ లాల్, హౌసింగ్ డీఈ హరి నాయక్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపీఓ వెంకట్, పంచాయతీ కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నేడు సిరసనగండ్ల బ్రహ్మోత్సవాల వేలం

నవతెలంగాణ- చారకొండ

మండల పరిధిలోని శిరసనగండ్ల గ్రామంలో ప్రతి సంవత్సరం శ్రీరామ నవమికి బ్రహ్మోత్సవాలు చేయడం ఆనవాయితీ. రెండో భద్రాదిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వాహణకు నేడు వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ బేరం రాము, ఆలయ ఈవో ఆంజనేయులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ దేరం రాము మాట్లాడుతూ ఈ వేలం పాటలో పాల్గొని వారు కొబ్బరికాయల కోసం రూ.5 లక్షలు, లడ్డు పులిహోర ప్రసాదాల కోసం రూ.2 లక్షలు తలనీలాల కోసం రూ.1 లక్ష, కొబ్బరి చిప్పల కోసం రూ.50వేలు, డీడీ లేదా నగదు రూపంలో చెల్లించాలని తెలిపారు.వేలం సోమవారం మధ్యాహ్నం 2గంటలకు ఆలయంలో దేవదాయ ధర్మ శాఖ, అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువత

నవతెలంగాణ-చారకొండ



జెల్ల రాములు- చెన్నమ్మ వారి జ్ఞాపకార్థకంగా మిత్ర బ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ఆదివారం చారకొండలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లోని, యువత పాల్గొని మానవత్వంతో రక్తదానం చేశారు. రక్తదానంలో పాల్గొన్న రాధాకృష్ణ మాట్లాడుతూ మీరు దానం చేసే రక్తం మరొకరికి జీవితంలో మరొక అవకాశాన్ని ఇస్తుంది. ఎవరైనా దగ్గరి బంధువు స్నేహితుడు లేదా మీరు కూడా కావచ్చని ఒక రోజు సాధారణ రక్త సరఫరా కోసం స్థిరమైన అవసరం ఉందన్నారు.

ప్రతి కార్యకర్త కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుంది : మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ - తిమ్మాజీపేట

పార్టీ కోసం పని చేసే వారికీ బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. మండలంలోని మారేపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ వార్డ్ మెంబర్ కుకుట్ల బీరయ్య తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామశించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామా స్థాయి నుంచి పార్టీని పటిష్టపర్చడంలో కార్యకర్తల పాత్ర క్రియాశీలకమైందన్నారు. ప్రతి కార్యకర్తకు అండగా పార్టీ ఎల్లప్పుడూ ఉంటుంది అని అన్నారు. అయన వెంట పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి నాయకులు వేణుగోపాల్ గౌడ్ మాజీ సర్పంచ్ రాజేందర్రెడ్డి వెంకటస్వామి, పరశురాములు, కొత్త వెంకటేష్, మల్లేష్, శివ, సైఫుద్దీన్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు వున్నారు.

నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు : ఎస్సై

నవతెలంగాణ - ఊరుకొండ



ప్రధాన రహదారిపై తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు వాహన చోదకులు, ప్రయాణికులు పోలీసులకు సహకరించాలని.. వాహన చోదకులు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఊరుకొండ ఎస్సై కృష్ణదేవ అన్నారు. ఆదివారం ఊరుకుండ మండల కేంద్రంలోని కల్వకుర్తి - జడ్చర్ల ప్రధాన రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ట్రాఫిక్ రూల్స్ ప్రకారం వాహనాలను నడపాలని.. మైనర్లకు వాహనాలను ఇవ్వరాదని.. మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మద్యం సేవించి వాహనాల నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని పేర్కొన్నారు. వాహనాలకు కండిషన్ తో పాటు నెంబర్ ప్లేట్లు, సంబంధిత పేపర్లు తప్పనిసరిగా ఉండాలని లేని పక్షంలో శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

వక్ఫ్ బిల్లును ఉపసంహరించుకోవాలి

- ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండీ.జబ్బార్
- రాజ్యాంగ పరిరక్షణకు ఐక్య పోరాటాలకు సిద్ధం కండి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మైనారిటీల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి.జబ్బార్ డిమాండ్ చేశారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఎండి.సలీం సభాధ్యక్షతన, అఖిల పక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ-వక్ఫ్ బిల్లుపై పౌరచర్చ అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మైనారిటీల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు నియమించిన జేపీసీలో ప్రతిపక్ష సభ్యులు సూచించిన ఒక్క సవరణను కూడా ఆమోదించకుండా నియంతృత్వంగా ఆమోదించడం సరైనది కాదన్నారు. మంద బలంతో తీసుకున్న నిర్ణయాలను ఎటువంటి ప్రజాస్వామిక చర్చలు లేకుండా అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రజాస్వామిక వాదులు మేధావులు ఖండించాలని కోరారు. భిన్నత్వంలో ఏకత్వం గల దేశాన్ని ఏకపక్ష విధానాలతో రాతి యుగాలలోకి నెడుతున్న కేంద్ర ప్రభుత్వ ధమన నీతిని ఖండించాలని కోరారు. విభజన విద్వేష రాజకీయాలు పెంచి పోషించే ఉద్దేశంతో తీసుకువచ్చిన వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకునేంతవరకు జరిగే పోరాటాలలో సమాజంలో అన్ని వర్గాలు కలిసి రావాలని కోరారు. రాజ్యాంగ పరిరక్షణకు తిలోదకాలు ఇచ్చి, ప్రజాతంత్ర హక్కులు కాలరాస్తూ, చట్టబద్ధ రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తూ అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమాన్ని విస్మరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని కోరారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం, బిల్లును వెనక్కి తీసుకునేంతవరకు జరిగే పోరాటాలలో కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రజలం మదరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆవాజ్ యూనియన్ రాష్ట్ర నాయకులు అబ్దుల్లా ఖాన్, మైనారిటీ హక్కుల సాధన సమితి నాయకులు నిజాం, అడ్వకేట్ అమీద్, సలీం, అనీష్, వహీద్ ఖాన్, మహమూద్, జమాలుద్దీన్, మహమూద్ పాషా, రహీం తదితరులు పాల్గొన్నారు.

మానవాళికి టీకాలే సంపూర్ణ ప్రాణ రక్ష

- జిల్లా అధికారి డాక్టర్ కే.రవికుమార్ నాయక్



నవతెలంగాణ - తెలకపల్లి

మానవాళికి టీకాలే సంపూర్ణ ప్రాణరక్షణ అని నాగర్‌కర్నూలు జిల్లా టీకా అధికారి డాక్టర్ కే.రవికుమార్ నాయక్ అన్నారు. జాతీయ టీకాకరణ సందర్భంగా ఆదివారం మండల కేంద్రానికి చేరుకున్న వారు తెలకపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో వ్యాక్సిన్ నిల్వలను, రికార్డులను, శీతలీకరణ మెయింటెనెన్స్‌ను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి చిన్నారికి 12 ప్రాణాంతక వ్యాధులు క్షయ, హెపటైటిస్.బి, పోలియో, కంఠసర్పి, కోరింత దగ్గు, ధనుర్వాతం, హిమోఫిలస్ ఇన్ఫ్లుఎంజా టైప్.బి, నిమోనియా, నీళ్ల విరేచనాలు, తట్టు, రుబెల్లా (జర్మన్ తట్టు), మెదడు వాపు వ్యాధులు రాకుండా నివారించడానికి టీకాకరణ చేస్తున్నామని తెలిపారు. టీకాల యొక్క పొటెన్సీ(ప్రభావం) తగ్గకుండా వ్యాక్సిన్ తయారీ నుంచి లబ్దిదారులకు టీకాలు అందించే వరకు శీతలీకరణను మెయింటైన్ చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తాలూకా, జిల్లా ఆస్పత్రులలో ఐఎల్ఆర్, డీప్ ఫ్రీజర్స్, వ్యాక్సిన్ క్యారియర్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు.శీతలీకరణ స్థితిని ఈ-విన్ ద్వారా ఆన్‌లైన్‌లో పర్యవేక్షణ చేయవచ్చు అని తెలియజేశారు. జిల్లాలో ప్రతి బుధవారం, శనివారం గ్రామాలలో వ్యాధి నిరోధక టికా కార్యక్రమాన్ని మహిళా ఆరోగ్య కార్యకర్తలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ సాధారణ జిల్లా ఆస్పత్రిలో ప్రతిరోజు అప్పుడే పుట్టిన నవజాత శిశువులకు బీసీజీ టీకా వేస్తున్నట్లు తెలిపారు. త్వరలో ఆరు రకాల కేటగిరి చెందిన పెద్దవారికి కూడా అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని, లో ఆడవారికి గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రాకుండా నివారించడానికి హెచ్‌పీవీ 12-17 సంవత్సరాల ఆడపిల్లలకు టీకా కరణ చేసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. నాగర్‌కర్నూల్‌లోని జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చింతపట్ల నీరజ్ కుమార్, పర్యవేక్షకుడు పసియుద్దీన్, మగ ఆరోగ్య కార్యకర్త టి.యాదగిరి, రవీందర్ రావు, అనురాధ తదితరులు పాల్గొన్నారు.



నీటి సమస్యను పరిష్కారం

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్



బిజినపల్లి మండలం లట్టుపల్లి గ్రామంలో ఎండా కాలంలో నీటి సమస్య ఉందని తెలియజేస్తే వెంటనే స్పందించి బోర్ బండి పంపించారు. గ్రామంలో మూడు బోర్లు వేయడం వల్ల నీళ్లు బాగానే వచ్చినవి. కార్యక్రమంలో లట్టుపల్లి గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు అభిమానులు ప్రజలు ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

అంతర్ రాష్ట్ర వృషభరాశుల విజేతలకు బహుమతి ప్రధానం



నవతెలంగాణ- ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం అంతర్రాష్ట్ర వృషభ రాశుల బండ లాగుడా పోటీలను నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ పోటీలలో 5 జట్లకు చెందిన వృషభరాశులు పాల్గొనగా కర్ణాటక, ఫాల్కన్ దొడ్డి చెందిన కాజా హుస్సేన్ వృషభరాశిలో మొదటి స్థానంలో గెలుపొందగా రూ.50 వేల నగదు బహుమతిని మాజీ ఎంపీటీసీ గోపిరెడ్డి రఘుపతి రెడ్డి మొదటి నగదు బహుమతి ప్రధానం చేశారు. రెండవ బహుమతి సుబ్బారెడ్డికి మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి రూ.40వేల నగదు బహుమతిని ప్రధానం చేశారు. మూడవ బహుమతి గోపాలకృష్ణ దక్కించుకోగా, నాలుగో బహుమతి జైపాల్ నాయుడు, ఐదో బహుమతి పూజారి పవన్‌లు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ నరసింహారావు, ఆలయ కమిటీ సభ్యులు, కట్టా అనంతరెడ్డి, అనంత ప్రతాపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు మాజీ ఎమ్మెల్యే ఆశీర్వదం

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

కొల్లాపూర్ పట్టణ కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సాయిరాం ఆహ్వానం మేరకు వారి సోదరుడు మహేష్, మానస వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



జగదీష్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

- మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్





నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను అవమానించే విధంగా వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ డిమాండ్ చేశారు. జగదీష్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మ ను కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దహనం చేశారు. టీపీసీసీ, సీఎల్పీ ఆదేశాల మేరకే స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ దళిత ప్రజా ప్రతినిధి స్పీకర్ స్థానంలో కూర్చోవడం బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోవడంలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీకాంత్ రెడ్డి, గోరేటి శ్రీనివాసులు, హరిదాసు, జిల్లెల్ల రాములు, దామోదర్ గౌడ్, శేఖర్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ ఉన్నారు.

బల్మూరు : మండల కేంద్రం బల్మూరులో ఆదివారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారన్నారు. టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ సూచనల మేరకు డీసీసీ అధ్యక్షులు, నాగర్‌కర్నూల్ అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆదేశాల మేరకు అచ్చంపేట నియోజవర్గం బల్మూర్ మండల కేంద్రంలో కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను దగ్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, బల్మూరు మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ సుధాకర్ గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షులు ఖదీర్, ఉపాధ్యక్షులు మాషన్న, తాజా మాజీ సర్పంచ్ ఎల్లికంటి శ్రీనివాసులు, ఓబీసీ సెల్ అధ్యక్షులు శివ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ
- ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని త్వరగా అమలులోకి తీసుకురావాలి





నవతెలంగాణ -కల్వకుర్తి

సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణకు చట్టం తీసుకువస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు ఎస్సీ వర్గీకరణ ప్రకారమే చేపట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తే ఎస్సీ ఉద్యోగాలన్ని మాలలకే చెందుతాయని అన్నారు. ఎస్సీలలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఎస్సీ వర్గీకరణ లేకపోవడం వల్ల గత 70ఏళ్లుగా ఉద్యోగ నియామకాల్లో తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. ఈ అన్యాయాన్ని గుర్తించే సుప్రీం కోర్టు అత్యున్నత రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ బలపరుస్తూ చారిత్రక తీర్పును ఇచ్చిందని తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేయాలని ప్రయత్నించడం దారుణమని అన్నారు. మార్చి 17న ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో పెడతామని ప్రకటించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్పటి వరకు ఉద్యోగ పరీక్షల ఫలితాలు నిలిపివేస్తే ఏమైందని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు తమ పోరాటం ఆగదని అన్నారు. వెంటనే ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో ఆమోదించడంతో పాటు త్వరగా అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీరపాకుల పరుశురాం మాదిగ, వీరస్వామి మాదిగ, ఇంజమూరి భాస్కర్ మాదిగ, జేఏసీ నాయకులు కానుగుల జంగయ్య, తుడుం కిరణ్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు రామరాజు మాదిగ, లాలయ్య మాదిగ, మాదిగ ఉద్యోగ సమైక్య జిల్లా నాయకులు వీరపాకల సురేష్ మాదిగ, రాజు మాదిగ, మల్లేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్ డెస్క్ : పెంట్లవెల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు, ఐదో రోజు రిలే దీక్షలు నిరసన కార్యక్రమానికి ఆదివారం ఎంఎస్‌పీ మండల ఇంచార్జీ శ్రీనివాసు ముఖ్యఅతిథి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేవరకు గ్రూప్-1 గ్రూప్-2 గ్రూప్-3లతో పాటు అన్ని రకాల ఫలితాలను నిలిపివేయాలని వారు డిమాండు చేశారు. అసెంబ్లీ పూర్తి అయ్యేవరకు ఎస్సీ వర్గీకరణ తాడో పేడో తేల్చాలని వారు హెచ్చరించారు. అదేవిదగా గ్రూపులుగా కాకుండా నాలుగు గ్రూపు, ఏ, బీ, సీ, డీలు చేయాలని, త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే రానున్న రోజుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో, ఎంఎస్‌పీ జిల్లా నాయకులు సింగోరం రాముడు, పెంట్లవెల్లి మండలం ప్రెసిడెంట్ బంకలి కురుమూర్తి, వైస్ ప్రెసిడెంట్ బత్తిని రాము, ప్రధాన కార్యదర్శి ఏ.వెంకటేష్, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : కోడేరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని మంత్రివర్గ విస్తరణలో భాగంగా మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని, గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఫలితాల్లో మాదిగల వాటా మాదిగలకు దక్కే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్‌జేఏసీ నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు ఆది సోమనాథ్, పూలే-అంబేద్కర్ జాతర కోడేరు మండల అధ్యక్షులు మిద్దె రామకృష్ణ, దళిత నాయకులు ఆది శరత్ బాబు, మిద్దె నాగేష్, ఆది మూడిండ్ల బాలకృష్ణ, మధు, యాపచెట్టు ఉషాన్, మిద్దె లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఊరుకొండ : ఎస్సీ ఏ, బీ, సీ, డీ సంపూర్ణ వర్గీకరణతోనే మాదిగల అభివృద్ధి .. భవిష్యత్ తరాలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు మాదిగ అన్నారు. ఆదివారం ఊర్కొండ మండల కేంద్రంలోని కల్వకుర్తి జడ్చర్ల ప్రధాన రహదారి పక్కన ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న దీక్షలు 6వ రోజుకు చేరుకున్నాయి. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులకు బీజేపీ మండల నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు గుడిగానిపల్లి రాజు మాదిగ మాట్లాడుతూ.. మాదిగల భవిషత్తు.. మాదిగల అభివృద్ధి ఎస్సీ వర్గీకరణతోనే అని, అందుకు అనుగుణంగానే మంద కృష్ణ మాదిగ ఎస్సీలలో ఉన్న 59 ఉపకులాలకు విద్య, ఉద్యోగ, రాజకీయ, సంక్షేమ రంగాలలో వ్యత్యాసం ఉందని గ్రహించి.. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సంఘంతో గత 30 సంవత్సరాల పోరాటం వల్ల ఫలించిన హక్కులు 59 కులాలకు జనాభా ప్రకారం ఏ, బీ, సీ, డీ గ్రూపులుగా పంచాలని, ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ చట్టం చేయాలనీ, వర్గీకరణ సూత్రాన్ని పాటించి ఉద్యగ నియామకాలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాదిగల హక్కుల కోసం నిరసన దీక్షలు కొనసాగుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేస్తే భవిషత్తులో కాంగ్రెస్ పార్టీని మాదిగలు నమ్మరని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు సుదర్శన్, జగదీశ్, బీజేపీ పార్టీ మండల నాయకులు రేవల్లి పరశురాం మాదిగ, తుప్పల వెంకటేష్ మాదిగ, తాడేం చిన్న మాదిగ, కళాకారుల సంఘం ఎర్రశయని పరమేష్ మాదిగ, నాయకులు మాడ్గుల శ్రీశైలం, కృష్ణ మాదిగలు, ఏసోపు, నరేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సహాయక బృందాలకు భోజనాలను పరిశీలన



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్

దోమల పెంట ఎస్ఎల్‌బీసీలో జరిగిన ప్రమాదంలో గత 22 రోజులుగా ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సహాయక చర్యల్లో పాల్గొంటున్న సహాయక బృందాలకు అందిస్తున్న భోజన వసతిలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదివారం మధ్యాహ్నం పరిశీలించారు. దోమల పెంటలోని జడ్పీహెచ్ఎస్, యూపీఎస్ స్కూల్, స్పోర్ట్స్ క్లబ్, ఈగల పెంటలోని జిమ్ సెంటర్, కళాభారతి, పటేల్ హాల్, ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన వసతి సదుపాయాలను పరిశీలించి, అవసరమైన మార్పులను నిర్వాహకులకు కలెక్టర్ సూచించారు. సహాయక సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన ఆహార, తాగునీరు, మెడికల్ సదుపాయాలు, రక్షణ సామాగ్రి వంటి అంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు. సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగేలా సిబ్బందికి అవసరమైన ప్రత్యేక పౌష్టికాహారం, వైద్య సేవలు, అవసరమైన సాధనాలు, ప్రత్యేక రక్షణ పరికరాలు, విశ్రాంతి ప్రాంతాలు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. సహాయక బృందాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గత 22 రోజులుగా నిరంతరాయంగా టన్నెల్ ప్రమాద స్థలంలో అహర్నిశలు శ్రమిస్తూ, సహాయక చర్యలు కొనసాగిస్తున్న రెస్క్యూ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. సహాయక కార్యకలాపాల్లో పాల్గొన్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ, రైల్వే బృందం, హైడ్రా, ర్యాట్ మైనర్స్ సహా ఇతర బృందాల సభ్యులు అత్యున్నత నిబద్ధతతో పనిచేస్తున్నారని, వారి సేవలు అమోఘమని ప్రశంసించారు. సహాయక చర్యలను మరింత సమర్థంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని వనరులు అందుబాటులో ఉంచుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ప్రజా సమస్యలు పరిష్కరించండి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. ఆదివారం దౌదర్‌పల్లిలోని బేడ బుడగ జంగాల కాలని నుంచి ప్రజా సమస్యలపై సర్వేను ప్రారంభించారు. బుడగ జంగాల కాలనీలో స్తంభాలకు సర్వీస్ వైర్లు లేవని కొన్ని విధులకు వీది దీపాలు లేవని, అంతర్గత సీసీ రోడ్లు లేకపోవడం ప్రజలు ఇంకా గుడిసెలలోనే జీవనం సాగిస్తున్నారని, వారసులకు రేషన్ కార్డులు లేకపోవడం వల్ల సంక్షేమ పథకాలకు అర్హత పొంద లేకపోతున్నామని వంటివి ప్రధాన సమస్యలుగా ఉన్నాయన్నారు, ఇందిరమ్మ కాలనీలో గత వారం రోజుల నుండి మంచినీరు రావడం లేదన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల వెనుక ఉన్న వీధులలో విధికి ఒక కులాయి మాత్రమే ఉందని, వచ్చే నీరు కూడా అపరిశుభ్రంగా వస్తున్నాయన్నారు. పిల్లిగుండ్ల వీధికి వెళ్లే దారిలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని,అంతర్గత సీసీ రోడ్లు వేయకపోవడంతో విపరీతమైన దుమ్ము ధూళి వల్ల చిన్నారులు, మహిళలు తీవ్ర ఆనారోగ్యాల పాలవుతున్నారన్నారు. ఆంజనేయ స్వామి గుడి నుంచి కింది వరకు ఉన్న ఇళ్లకు మంచినీరు సరాఫర కావడం లేదని దీనివల్ల చిన్నారులు, గర్భిణీల అవసరాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాలనీలో తమ కుమార్తెలకు వివాహాలు అయి వారికి సంతానం కలిగినప్పటికీ ఇప్పటివరకు కల్యాణ లక్ష్మి డబ్బులు రాలేదని తమ దృష్టికి తీసుకొచ్చినట్టు చెప్పారు. కాలనీలో ప్రభుత్వ పాఠశాల లేకపోవడం వల్ల విద్యార్థులు సంఘాల చెరువు దగ్గర ఉన్న రెండు పడక గదుల ఇళ్ల దగ్గర ఉన్న పాఠశాలకు వెళ్తున్నారని, రవాణా సౌకర్యం ఆర్థిక ఇబ్బంది వల్ల కొంతమంది విద్యార్థులు పాఠశాలకు వెళ్లడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీల నిర్మాణం చేపట్టకపోవడం వల్ల మురుగు నీరు రోడ్డుపై నిలుస్తున్నదని, దీని వల్ల దోమలు పెరిగి అనారోగ్యాల పాలవుతున్నామని తమ దృష్టికి తెచ్చారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారి యంత్రాంగం తక్షణమే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. సర్వేలో చందు, తిమ్లా నాయక్, అనిల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ గౌడ్‌కు ఘన సన్మానం

మక్తల్ : తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించు కొని మహబూబ్‌నగర్ పట్టణంలో వారిని కలిసి శాలువా పూలమాల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు కే.శ్రీని వాసులు గుప్తా, మాజీ సర్పంచ్ కొత్త కాపు గోవర్ధన్ రెడ్డి, నాయకులు అశోక్ కుమార్‌గౌడ్, బండారు ఆనంద్, ఎలిగండ్ల బాలప్ప ఉన్నారు.

రంజాన్ కిట్ పంపిణీ

నవతెలంగాణ- ఊట్కూర్

రంజాన్ మాసం సందర్భంగా మండల కేంద్రమైన ఊట్కూర్‌లో రంజాన్ కిట్ నిత్యావసర సరుకులను పేద కుటుంబాలకు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో పేద ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని భావించి దాదాపు రూ.2వేలు విలువగల రంజాన్ కిట్‌ను సలీం నవాబ్ (మహబూబ్‌నగర్) వారి సహకారంతో పంపిణీ చేసినట్లు ఎంపీజె జిల్లా అధ్యక్షులు ఖాజీమ్ హుస్సేన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖాదర్(కర్నూల్) ఇర్ఫాన్, ముజీబ్ హుస్సేన్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసి లెటర్ అందజేత



నవతెలంగాణ-ధరూర్

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధరూర్ మండలం పెద్దపాడు గ్రామనికి చెందిన రాజుకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు అయిన రూ.75వేలు ఎల్ఓసి లెటర్‌ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజయ్ భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు విక్రమ సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలను దర్శించుకున్న ప్రముఖులు

నవతెలంగాణ-అలంపూర్

ఐదవ శక్తిపీఠం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను ఆదివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రిటైర్డ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాల కొండయ్య దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు సాదర స్వాగతం పలికి జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఉస్మానియా యూనివర్సిటీలో..
నిషేధాజ్ఞలను వెంటనే ఎత్తివేయాలి : బీఆర్ఎస్వీ



జోగులాంబ గద్వాల : ఉస్మానియా యూనివర్సిటీలో విధించిన నిషేధజ్ఞలను వెంటనే ఎత్తివేయాలని, లేనిచో యూనివర్సిటీ అగ్ని గుండంగా మారుతుందని బీఆర్ ఎస్వీ జిల్లా కో-ఆర్డినేటర్ కురువ పల్లయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివా రం ఐజ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పల్లయ్య మాట్లాడుతూ ఉస్మానియా యునివర్సిటీలో ఎలాంటి ఆందోళనలు చేయదు అని రిజిస్టర్ ఆదేశాలు జరిచేయడం అంటే తెలంగాణ ఉద్యమాన్ని అవమాన పరచడమే అన్నారు. తెలంగాణ ఉద్యమానికి గుండెకాయ అయిన టువంటి ఉస్మానియాలో నిషేధాజ్ఞలు విధిస్తే ప్రొఫెసర్ కోదండ రామ్, ఆకునూరి మురళి ఎక్కడ పడుకున్నారు? మేధావులు అనీచెప్పుకునే ప్రజగొం తుకలు ఎక్కడ ఉన్నాయి. తెలంగాణను రావనకాష్టంగా మారుస్తున్న తెలంగాణ ద్రోహి రేవంత్ అసెంబ్లీలో పరుష పదజాలంతో మాట్లాడుతుంటే ఎక్కడ పోయింది మీ మేధావితనం. తెలంగాణ సాధకుడు, జాతిపిత కేసీఆర్‌ని స్ట్రెచర్, మార్చురీ అనీ అంటే రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలు ఉక్రోశానికి లోనుకాక తప్పదు. గతంలో కేసీఆర్ గారి కుటుంబాన్ని తనదైన రీతిలో మాట్లాడింది ఈ దొంగ రేవంత్ రెడ్డి కదా..! దేశంలోని ముఖ్యమంత్రులపై చేసిన సర్వేలో వరెస్ట్ సీఎం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. 2014 తరవాత కేసీఆర్ తెలంగాణను దేశంలో నెంబర్ వన్ చెస్తే, ఈ ఓటుకు నోటుకు దొంగా తెలంగాణ రాష్ట్రాన్ని దశబ్దా కాలం పాటు వెనకు తీసుకుపోయిండన్నారు. రాష్ట్రంలో యూనివర్సిటీలో తక్షణమే రెగ్యులర్ పోస్టులను భర్తీ చేయాలి.

ఈ బడ్జెట్లో విద్యకు 15శాతం కేటాయించాలి బడ్జెట్..

విద్యార్థులకు ఇచ్చిన హామీ 5లక్షల భరోసా కార్డు, స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్‌మెంట్ మహిళా విద్యార్థినిలకు స్కూటీలు మహిళలకు చేయూత కింద 2500 తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టౌన్ మాజీ ప్రెసిడెంట్ కుర్వ వీరేష్, తులసి గౌడ్, రాజు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తాం : మంత్రి జూపల్లి

ఆత్మకూరు : పురావస్తు శాఖ ద్వారా అధ్యయనం జరిపించి వనపర్తి జిల్లాలోని చంద్రగడ్ కోట, దేవాలయ ప్రాచుర్యాన్ని, చరిత్రను వెలికి తీసేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర అబ్కారి, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం అమరచింత మండల పరిధిలోని చంద్రగడ్ గ్రామంలో ఉన్న చంద్రగడ్ కోటను మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరితో కలిసి మంత్రి సందర్శించారు. చంద్రగడ్ కోటపై ఉన్న రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డీఎస్పీ వెంకటేశ్వర్లు,మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రహమతుల్లా, మొగలి గంగాధర్ గౌడ్, తులసిరాజు, పరమేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు వెంకట నరసింహారావు, యాదగిరి శెట్టి, మని వర్ధన్ రెడ్డి, తదతరులున్నారు.

జిల్లా కలెక్టరేట్ ముందు అంగన్వాడీల ధర్నా, వంటవార్పు

నవతెలంగాణ-మక్తల్



అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని మార్చి 17, 18 రెండు రోజులపాటు ధర్నా 48గంటల వంటవార్పు కార్యక్రమం విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ పిలుపునిచ్చారు. శనివారం మక్తల్ ఐసీడీఎస్ సీడీపీఓ కార్యాలయంలో ఈ విషయమై వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసే పీఎం శ్రీని మొబైల్ సెంటర్స్‌ను, ఎన్ఈపీని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా అంగన్వాడీలకు కనీస వేతనం రూ.18వేలు అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పును సవరించి అంగన్వాడీలకు గ్రాటివిటీని గుజరాత్ హైకోర్టు తీర్పు మేరకు పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కోసం నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు దగ్గర రెండు రోజులపాటు జరిగే వంట వార్పుకు ధర్నాలో మక్తల్ ప్రాజెక్టులోని అంగన్వాడీ టీచర్లు మినీ టీచర్లు, హెల్పార్లు అందరూ పాల్గొంటున్నట్లు సీడీపీఓకు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో మంజుల, డి.విజయలక్ష్మి, సుజాత, భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

ముడుమల్ నిలువురాళ్లకు..
యునెస్కో శాశ్వత గుర్తింపుకు ప్రభుత్వం కృషి

- పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- నిలువురాళ్ల పరిరక్షణకు చర్యలు తీసుకుంటాం
- పర్యాటక, చారిత్రక, పరిశోధన కేంద్రంగా తీర్చిదిద్దుతాం
- నిలువురాళ్ల ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది





నవతెలంగాణ-క్రిష్ణా

ముడుమల్ నిలువురాళ్లకు యునెస్కో గుర్తింపు కోసం ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో చోటు దక్కడం తెలంగాణకు గర్వకారణమని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా కృష్ణ మండలం ముడుమల్ నిలువు రాళ్లను మంత్రి సందర్శించారు. నిలువురాళ్లు, సప్తర్షి మండలంతో ఖగోళ పరిజ్ఞానాన్ని, కాలాలను, వాతావరణ మార్పులను ఆనాడే తెలుసుకునేవారని, కాలాలను గుర్తించడానికి ఆది మానవులు నిలువురాళ్లను ఓ క్రమంలో ఏర్పాటు చేసినట్లు చారిత్రక పరిశోధకులు, ఖగోళ శాస్త్రవేత్తలు మంత్రికి వివరించారు. ఎలాంటి సాంకేతికత లేని 4 వేల సంవత్సరాల క్రితమే రాళ్ల ద్వారా తెలుసుకోవడం అనేది ఆబ్బురపరిచేలా, అద్భుతంగా ఉందని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ నిలువురాళ్లకు యునెస్కో శాశ్వత గుర్తింపు కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, నిలువు రాళ్లకు ప్రపంచస్థాయిలో ప్రత్యేక స్థానం దక్కుతుందని, ప్రపంచ పటంలో ముడుమల్ గ్రామ పేరు నిలుస్తుందన్నారు. అప్పుడు అంతర్జాతీయ స్థాయిలో వీటికి ప్రాధాన్యం ఉంటుందని, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడంతో పాటు ఉద్యోగ అవకాశాలు, మౌలిక వసతులు మెరుగవుతాయని, పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. నిలువురాళ్ల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని, పర్యాటక, చారిత్రక, పరిశోధన కేంద్రంగా తీర్చిదిద్దుతామని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కృషి, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్, తెలంగాణ హెరిటేజ్ శాఖ, టిటా గ్లోబల్ ట్రస్ట్ సహకారం వల్లే నిలువు రాళ్ళకు ఈ గుర్తింపు లభించిందని వెల్లడించారు. ఈ ప్రాంత అభివృద్ధి, శాశ్వత గుర్తింపు కోసం తదుపరి కార్యాచరణ ప్రణాళిక, తదితర అంశాలపై త్వరలోనే ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. ఈ సైట్‌లో భూములు కోల్పోయిన వారికి పరిహారం చెల్లిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్, డెక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్ వేదకుమార్, ఖగోళ శాస్త్ర విభాగ ప్రొఫెసర్ రుక్మిణి, డోసియర్ ఆర్కిటెక్ట్ నిపుణుడు సూర్యనారాయణ, హెరిటేజ్ విభాగ అసిస్టెంట్ డైరెక్టర్ నాగలక్ష్మి, రీసెర్చ్ స్కాలర్ డా.ప్రవీణ్, ఆర్డీఓ రాంచందర్ నాయక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, టిటా గ్లోబల్ ట్రస్ట్ నిర్వాహకులు సందీప్ మక్తలా తదితరులున్నారు.

ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాజు



నవతెలంగాణ-గట్టు

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ బిల్లులు తక్షణమే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాజు కోరారు. ఆదివారం మండల పరిధిలోని గంగిమాన్ దొడ్డి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాజు మాట్లాడుతూ ఉపాధి హామీ పనిలో కూలీలకు బిల్లులు రాక గ్రామాలలో ఉపాధి హామీ పనులకు ప్రజలు రావడంలేదని, కావున జిల్లా అధికారులు తక్షణమే జోక్యం చేసుకొని జిల్లాలో పెండింగులో ఉన్న ఉపాధి హామీ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు గ్రామాలలో ప్రజలకు పనులు లేక వలసలు పోయే పరిస్థితి వస్తుందని కరువుతో పస్తులు ఉండే పరిస్థితి ఉందని తక్షణమే గ్రామాలలో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని కోరారు. గంగిమాన్ రెడ్డి గ్రామంలో ఉపాధి హామీ పనులు నేటికీ ప్రారంభించలేదని అన్నారు. చేసిన పనికి సకాలంలో బిల్లులు రాకపోవడంతో ఉపాధి హామీ పని అంటేనే చీదరించుకునే పరిస్థితి ఉన్నదని, దీనివల్ల ప్రజలు ఉపాధి హామీ పనికి దూరమయ్యే అవకాశం ఉందని తెలిపారు. అధికారులు ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించి అధిక సంఖ్యలో ప్రజలు ఉపాధి హామీ పనులకు వచ్చే విధంగా ప్రచారం చేయాలన్నారు. ధరల పెరుగుదలతో ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుందని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.600 కూలీ ఇవ్వాలని ఏడాదికి 200 రోజులు పని కల్పించాలని కోరారు. నిత్యవసర వస్తువులపై ఉన్న జీఎస్టీ ధరలు తగ్గించి ప్రజలకు ఉపసేమానం కల్పించాలని కోరారు. ఉపాధి కూలీల జనాభాకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదన్నారు. దేశంలో 30 కోట్ల మంది ఉపాధి కూలీలు ఉన్నారని వారికి కేంద్ర బడ్జెట్‌లో రెండున్నర లక్షల కోట్లు కేటాయించాలని కానీ కేంద్ర ప్రభుత్వం 86 వేల కోట్లు కేటాయించి చేతులు దులుపుకుందన్నారు. కేటాయించిన బడ్జెట్ కూడా ఉపాధి హామీ కూలీల కోసం ఖర్చు చేయకుండా ఇతర రంగాలకు దారి మళ్లిస్తున్నారని విమర్శించారు. ఉపాధి హామీలో పనిచేసే కూలీలకు గడ్డపార తట్ట మెడికల్ కిట్టు ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలయ్యే పరిస్థితి గ్రామాలలో కనిపించడం లేదని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ప్రతి ఉపాధి కూలికి రూ.12వేలు చెల్లించాలన్నారు. ఊరి మొత్తానికి ఒక కోడి ఇంటింటికి ఒక ఈక అనే పద్ధతిలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొనసాగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నా లేక ఇందిరమ్మ ఆత్మవంచన భరోసన అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాక పూరి గుడిసెలు మట్టి మిద్దెలు కిరాయిడ్లలో దుర్భరమైన జీవితం జీవిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం లేదని ఇందిరమ్మ కమిటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులకే ఇందిరమ్మ ఇండ్లు వస్తున్నాయని అన్నారు మహిళలకు నెలకు 2500 ఇస్తామని చెప్పి ఇవ్వడం లేదని అన్నారు. రైతు భరోసా రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని విమర్శించారు. ఎన్నికల ముందు మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క వాగ్దానం పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాల అమలకు ప్రజలను రైతులను సమీకరించి దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యకర్తలు రామాంజనేయులు, పరశురాముడు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పులి మామిడిని మండలంగా ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఊట్కూర్



పూలి మామిడికి నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక మాజీ సర్పంచ్‌లు పెద్ద సూరయ్య గౌడ్, చిన్న సూరయ్య గౌడ్ ఆధ్వర్యంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, పర్యటక, సంస్కృతి, పురవాస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ మండలంలోనే పెద్ద గ్రామపంచాయతీ పులి మామిడి గ్రామం ఉందని వీటిలో జనాభా కూడా దాదాపు ఎనిమిది వేల దాకా ఉంటారని వారు పేర్కొన్నారు. వీటికి గాను మంత్రి స్పందించి తాను మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులున్నారు.

దేవాలయాన్ని సందర్శించిన మంత్రి



నవతెలంగాణ-ఊట్కూర్

మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలో గుట్టపైన ఉన్న రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పర్యట సాంస్కృతి పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి తదితరులు సందర్శించి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు దేవాలయం ప్రాముఖ్యత గురించి మంత్రికి వివరించారు.అనంతరం జరిగిన సమావేశంలో పులిమామిడి గ్రామస్తులు తమ గ్రామ సమస్యలు, తోపాటు గుట్ట పైన ఉన్న రామలింగేశ్వర స్వామి దేవాలయానికి రోడ్డు వ్యవస్థ ఏర్పాటు చేయాలని మంత్రిని, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామస్తుల సమస్యలు పరిష్కారం అయ్యేలా చేస్తాననీ, దేవాలయ అభివృద్ధిలో భాగంగా పది లక్షల రూపాయల నిధులను విడుదల అయ్యేలా చేస్తాన్నారు. దీనికి ముందు గ్రామస్తుల ఆధ్వర్యంలో శాలువాలతో పూలమాలతో మంత్రిని, ఎమ్మెల్యే, నాయకులకు ఘనంగా సన్మానించారు. ఈబీకేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలకృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జి.జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-నారాయణపేట

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి జి.జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ టీపీసీసీ, స్థానిక ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో పేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు, ఏఎంసి చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి.సలీంల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఎమ్మెల్యే మాజీ మంత్రి జి.జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి.సలీం లు మాట్లాడుతూ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి వెంటనే స్పీకర్ కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. దళిత బిడ్డను అత్యున్నతమైన అసెంబ్లీ స్పీకర్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ కూర్చోబెడితే ఓర్వలేని తనంతో స్పీకర్‌ను కించపరిచే విధంగా మాట్లాడడం ఇది దొరల అహంకారానికి నిదర్శనం అని అన్నారు. స్పీకర్‌కు వెంటనే జగదీశ్వర్ రెడ్డి క్షమాపణ చెప్పాలని లేకపోతే కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ మాజీ మంత్రిని, బిఆర్ఎస్ నాయకులను తిరగనియ్యకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోట్ల మధుసూదన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మహేష్, సతీష్ గౌడ్, రమేష్, సూర్యకాంత్, ఆర్టీఏ బోర్డు మెంబెర్ పోషల్ రాజేష్, మార్కెట్ డైరెక్టర్ బోయ శరణప్ప, యూసుఫ్ తాజ్, పళ్ళ అనిల్, బండగొండ రాంచందర్,రామ్ గోపాల్, ఎరకలి వెంకటయ్య, జలీల్, మజీద్, మసి పవన్, సునీల్, మాజీద్ పాషా, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

గట్టు : తెలంగాణ రాష్ట్ర దళిత సభాపతి పై హేళన చేసి మాట్లాడితే సహించేది లేదు తస్మాత్ జాగ్రత్త నీ నియోజకవర్గంలో కూడా మా దళితులు ఉన్నారు. నీ నియోజకవర్గంలో కూడా దళితులు చుస్తున్నారు తస్మాత్ జాగ్రత్త జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీలో తమ యొక్క నియోజకవర్గ సమస్యల పైన మాట్లాడలే కానీ నీవు ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదు జగదీశ్వర్ రెడ్డి సూర్యాపేటలో సమస్యలపై దృష్టి పెట్టు సూర్యాపేటలో ఉన్న ప్రజలు నిన్ను ఎందుకు గెలిపించాము అని బాధపడుతున్నారు తస్మాత్ జాగ్రత్త జగదీశ్వర్ రెడ్డి నోరు బాగుంటేనే ఊరు బాగుంటుంది నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు పెద్దలను ఎలా గౌరవించాలో తెలుసుకో నీకు నీ తల్లిదండ్రులను నేర్పిన సంస్కారం ఇదేనా ఒక్కసారి నీ నిక్కితకు వదిలేస్తున్నాం నీ నియోజకవర్గంలో దళితుల పట్ల ఇలానే ప్రవర్తిస్తావా అలాంటప్పుడు జరిగిన ఎలక్షన్‌లో దళిత ఓట్లతో ఎలా అడుక్కున్నావ్ నీకు సిగ్గుగా అనిపించడం లేదా తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు ఎవరు ఏం మాట్లాడుతున్నారన్నది కాబట్టి జగదీశ్వర్ రెడ్డి నీ నోటిని అదుపులో పెట్టుకొని మాట్లాడాలని మారెన్నడైనా దళితుల పట్ల హేళనగా మాట్లాడితే మాత్రం నీకు బుద్ధి చెప్పాల్సిన సమయం వస్తుందని అని అన్నారు

సంతోష్‌నగర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలి

- ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కు వినతి



నవతెలంగాణ-అలంపూర్

అలంపూర్ పట్టణంలోని సంతోష్ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం ఏఐసీసీ కార్యదర్శి ఎస్ఏ సంపత్ కుమార్‌కు అలంపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవరపోగు నరసింహ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ కాలనీ ప్రజలు అండర్ డ్రైనేజ్ వల్ల ఎదుర్కొంటున్న సమస్యను, మిషన్ భగీరథ నీళ్ల సమయానికి సప్లై కావడం లేదని సంపత్ కుమార్ కు వివరించారు. ఇందుకు స్పందించిన సంపత్ కుమార్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

కన్ఫ్యూజ్ కాకుండా పరీక్షలు రాయాలి

- ఎంఈఓ రామచంద్ర చారి
- 100శాతం ఉత్తీర్ణతకు కృషి



పదో తరగతి పరీక్షలు రాసి విద్యార్థులు మొదటిగా ప్రశ్నపత్రం మంచిగా చదవాలని కన్ఫ్యూజింగ్ కాకుండా ప్రశ్నలు చదివి జవాబు తెలిసిన వాటికి ముందుగా తనకు వచ్చే ప్రశ్నలకు జవాబులు రాయాలని ప్రశ్నలకు జవాబు రాని వాటికి ఆలోచన చేసి గుర్తు చేసుకుని రాయాలని ఎంఈఓ రామచంద్ర చారి అన్నారు. శనివారం ఆయన నవ తెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రాత్రి సమయంలో తొందరగా నిద్రపోవాలని ఉదయం పరీక్ష కేంద్రాలకు వచ్చేటప్పుడు టిఫిన్ చేసుకొని రావాలని సూచించారు. ఈరోజు పేపర్ ఈరోజుకే ప్రిపేర్ అయి ఉండాలన్నారు. పరీక్షలు రాసి విద్యార్థులు ఆందోళనకు గురి కాకుండా టైం వేస్ట్ చేయకుండా పరీక్షలు రాయాలని సూచించారు. ఈనెల 21 నుంచి ఏప్రిల్ 2వ తేది వరకు పదో తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4:30 నిమిషాల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. పదో తరగతి పరీక్షలు నిర్వహించే కేంద్రాల పాఠశాలలకు మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పాఠశాలలు జరుగుతాయన్నారు.

నవతెలంగాణ-ఊట్కూర్

నవ : పరీక్షలు రాసే విద్యార్థులు మొత్తం ఎంతమంది?

ఎంఈఓ : 513 మంది విద్యార్థు లు పరీక్షలకు హాజరవుతున్నారు. వీటిలో 202 మంది బాలురు, 311 మంది బాలికలు విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు.

నవ : పరీక్షల నిర్వహణకు అధికారుల నియామకం జరుగుతుందా?

ఎంఈఓ : ఒక పరీక్ష సెంటర్ కు ఒక్కరు సీహెచ్‌డీఓ ఉంటారని 100మంది విద్యార్థులకు 5 మంది యూనిస్ లెటర్ ఉంటారన్నారు.

నవ : పరీక్షల టైం టేబుల్ ఏమిటి?

ఎంఈఓ : ఈనెల 21న పదో తరగతి పరీక్షలు ప్రారంభం అవుతాయి వచ్చే నెల 2వ తేదీ వరకు పరీక్షలు కొనసాగుతాయన్నారు. ప్రతిరోజు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు కొనసాగుతాయన్నారు.

నవ : గతం కంటే ఈసారి మెరుగైన ఫలితాలు వస్తాయని భావిస్తున్నారా?

ఎంఈఓ : కచ్చితంగా 100శాతం పదో తరగతి ఉత్తీర్ణత శాతం వస్తుందని ఆశ భావం వ్యక్తం చేశారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను ఉపాధ్యాయులు నిర్వహించి విద్యాబోధనలు చేశారన్నారు. మక్తల్ ఎమ్మెల్యే సహకారంతో డిజిటల్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని పదో తరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

నవ : హాల్ టికెట్ పై సంతకం లేకుండా పరీక్షలు రాయవచ్చా?

ఎంఈఓ : విద్యార్థులు హాల్ టికెట్లు ఆన్‌లైన్‌లో తీసుకునే అవకాశం ఉందన్నారు.

నవ : పరీక్ష కేంద్రాలు ఎన్ని ఏర్పాటు చేశారు?

ఎంఈఓ : మండల వ్యాప్తంగా నాలుగు పదవ తరగతి పరీక్ష కేంద్రాలు ఉన్నాయన్నారు. అందులో ఊట్కూర్‌లోని బాలికల, బాలుర పాఠశాలలో పులిమామిడి గ్రామంలోని కేజీబీవీలో ఒక సెంటర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మరో సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

నవ : పరీక్షల కేంద్రాల దగ్గర ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు?

ఎంఈఓ : పదో తరగతి పరీక్షల కేంద్రాల వద్ద తాగునీటి సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. వైద్య పరీక్షల కోసం వైద్య సెంటర్ ఏర్పాటు చేయడం అలాగే గట్టిగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

మంత్రి టీజీ.భరత్‌ను కలసిన మహమ్మద్ ఇస్మాయిల్

అలంపూర్ : ఆంధ్రప్రదేశ్ మంత్రి టీజీ.భరత్‌ను కర్నూలు జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర టెలికాం సలహా (టిఎసి) కమిటీ సభ్యులు మహమ్మద్ ఇస్మాయిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రితో అలంపూర్ పట్టణానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు మహమ్మద్ ఇస్మాయిల్ తెలిపారు. వీరివెంట కాంగ్రెస్ నాయకులు గోకారి, మహమ్మద్ రఫీ, రాధ కృష్ణ , రమేష్ , ఉదయ్ తదితరులు ఉన్నారు.

